నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

డిగ్రీ పరీక్షకేంద్రాలు ఏర్పాటు చేయాలి

• విద్యార్థులతో విద్యార్థి సంఘు నాయకుల రాస్తారోకో

నవతెలంగాణ-జన్నారం

డిగ్రీ పరీక్ష కేంద్రాలు స్థానికంగా ఏర్పాటు చేయాలని డిగ్రీ విద్యార్థులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వాహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్షెట్టిపేట పట్టణంలో డిగ్రీ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారని, అక్కడికి వెళ్లి తాము పరీక్షలు ఎలా రాయాలంటే ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో విధంగానే, జన్నారంలోనే డిగ్రీ పరీక్షల కేంద్రాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తుండగా, రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై సతీష్, సంఘటన స్థలానికి వెళ్లి విద్యార్థులకు నచ్చజెప్పి రాస్తారోకోని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేఖర్, జియావుద్దీన్, ఏబీవీపీ మండల అధ్యక్షుడు మనీష్, ఇతర విద్యార్థి సంఘ నాయకులు వివిధ కళాశాల చిన్న విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-నస్పూర్



నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్‌పై 18 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం తీర్మానం చేసి కలెక్టర్ బధావత్ సంతోష్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు పలువురు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. దీనితో కాంగ్రెస్‌కు 16 మంది కౌన్సిలర్‌తో పాటు ఇద్దరూ సీపీఐ కౌన్సిలర్లు తోడవడం, 18 మంది మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. అనంతరం కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, 20వ వార్డ్ కౌన్సిలర్ సురిమిల్ల వేణు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నస్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరగడం లేదని, అవినీతి తప్ప అభివృద్ధి లేదని ఆరోపించారు. గత పాలకులు అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకోవడమే ధ్యేయంగా పనిచేశారని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

హౌసింగ్‌కు పునరుత్తేజం..!

• గృహనిర్మాణశాఖ పునరుద్ధరణకు సర్కారు కసరత్తు
• గృహజ్యోతి పథకం ఈ సంస్థకు అప్పగించే అవకాశం
• సొంత శాఖకు తిరిగిరానున్న పూర్వ ఉద్యోగులు
• జనంలో ఆశలు రేకెత్తిస్తున్న ప్రభుత్వ నిర్ణయం



హౌసింగ్‌కార్పొరేషన్.. ఇది పేదోడికి గూడు కల్పించే సంస్థ. గతంలో ఈ కార్పొరేషన్ పేరు జనం నోళ్లలో నానుతూ ఉండేది. గత ప్రభుత్వాలు ఇండ్లు మంజూరు చేయాలంటే ఈ సంస్థ ద్వారానే కేటాయించే వారు. కానీ తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఈ సంస్థ మనుగడ లేకుండా పోయింది. ప్రజా జీవనంలో కీలకంగా ఉన్న ఈ శాఖను తొలగించి దీని స్థానంలో అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంల నిర్మాణ పథకాన్ని తీసుకొచ్చింది. కానీ ఈ పథకం సక్సెస్ కాకపోవడంతో పాటు నిర్మించిన ఇండ్లను సైతం అర్హులకు కేటాయించలేకపోయింది. దీంతో తాజాగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఈ సంస్థను మనుగడలోకి తీసుకురావాలని యోచిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా చేపట్టనున్న గృహజ్యోతి పథకం ఈ సంస్థ ద్వారానే అమలు చేయాలని భావిస్తోంది. ప్రత్యేకంగా రాష్ట్రంలో గృహనిర్మాణ మంత్రిత్వ శాఖను సైతం కేటాయించడం ఈ సంస్థకు పునరుత్తేజం కలగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన గృహనిర్మాణశాఖ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కనుమరుగైంది. ఆనాటి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనూ ఈ సంస్థ ద్వారానే పేదలకు గృహాలు మంజూరుచేసేవి. కానీ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల స్థానంలో డబుల్ బెడ్‌రూంలు నిర్మించి ఇస్తామని..ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేయడంతో పాటు సీఐడీ విచారణకు ఆదేశించింది. గృహనిర్మాణశాఖతో ఎలాంటి ప్రయోజనం లేదనే కారణంగా ఈ సంస్థను కిందటి ప్రభుత్వం మూసివేసింది. ఈ శాఖలో ఉన్న ఉద్యోగులందరినీ వివిధ శాఖల్లో విలీనం చేసింది. కేవలం డబుల్ బెడ్‌రూంలను పర్యవేక్షించేందుకు ఒక నోడల్ అధికారితో పాటు నలుగురు ఉద్యోగులు, ఇద్దరు అటెండర్లను మాత్రం అలాగే ఉంచింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించే డబుల్ బెడ్‌రూంలను ఆర్అండ్‌బీకి అప్పగించగా.. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖకు అప్పగించింది. గృహనిర్మాణశాఖను కేవలం పర్యవేక్షణకు పరిమితం చేసింది. దీంతో ఈ పదేండ్ల కాలంలో ఈ సంస్థ రూపురేఖలు పూర్తిగా కోల్పోయింది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో మళ్లీ గృహనిర్మాణశాఖను రంగంలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఇండ్ల పర్యవేక్షణకు అధికారులు..!

గతంలో గృహనిర్మాణశాఖలో ఇండ్ల కేటాయింపు, నిర్మాణం, పర్యవేక్షణ కోసం ఉమ్మడి జిల్లా పరిధిలో ఒక ప్రాజెక్టు డైరెక్టర్(పీడీ)తో పాటు ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ డివిజన్లలో ఒక్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) ఉండేవారు. మరోపక్క ఏడు మండలాలకు ఒక సబ్ డివిజన్‌కు ఒక డీఈతో పాటు మండలానికి ఏఈ ఉండటంతో పాటు పర్యవేక్షణకు మండలానికి ముగ్గురు చొప్పున వర్క్ ఇన్స్‌పెక్టర్లు ఉండేవారు. వీరి పర్యవేక్షణలో గృహనిర్మాణాలను వేగవంతం చేసేందుకు వీలుండేది. ముఖ్యంగా ఎవరైనా అర్హులకు ఇండ్లు రాకపోతే వీరిని సంప్రదించేందుకు ఆస్కారం ఉండేది. నిర్మించిన ఇండ్లకు బిల్లుల కోసం లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ శాఖను సంప్రదించే వారు. డబుల్‌బెడ్‌రూం పథకం వచ్చిన నాటి నుంచి ఇండ్లు కావాలంటే ఉన్నతాధికారులకు దరఖాస్తులు చేయాల్సి వచ్చింది. కానీ ఉమ్మడి జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మినహా ఎక్కడా ఈ రెండు పడక గదుల ఇండ్లను కేటాయించిన దాఖలాలు కనిపించలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న గృహజ్యోతి పథకం ఈ సంస్థ ద్వారానే అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

తిరిగి రానున్న పూర్వ ఉద్యోగులు..!

గతంలో గృహనిర్మాణశాఖలో పనిచేసిన ప్రభుత్వ, కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం వివిధ శాఖలకు డిప్యూటేషన్‌పై పంపించింది. కొందరికి ఇతర శాఖల్లో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఒప్పంద ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ శాఖ పరిధిలో పనిచేసిన అనేక మంది ఉద్యోగులు ప్రస్తుతం ఇతర శాఖల్లో ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం గృహనిర్మాణశాఖను పునరుద్ధరించాలని భావించడంతో డిప్యూటేషన్‌పై ఈ శాఖ ఉద్యోగులందరూ మళ్లీ ఈ శాఖలోకి వస్తారని భావిస్తున్నారు. గతంలో ఈ శాఖలో పనిచేసిన ఒప్పంద ఉద్యోగులు సైతం ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి కల కోసం పదేండ్లుగా ఎదురుచూస్తున్న అనేక మంది నిరుపేదలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సంస్థను పునరుద్ధరించే అవకాశం

బసవేశ్వర్, నోడల్ అధికారి, గృహనిర్మాణశాఖ



రాష్ట్రంలో గృహనిర్మాణశాఖను ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. విధి విధానాలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇతర శాఖల్లో డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉద్యోగులు కూడా తిరిగి వస్తారు. ప్రభుత్వం నుంచి ఇంకా అధికారికంగా ఆదేశాలు రాలేదు. రాగానే తదుపరి చర్యలు ప్రారంభిస్తాం.

ఆటో డ్రైవర్లకు జీవనభృతి ఇచ్చి ఆదుకోవాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించి ఆటో డ్రైవర్ల కు జీవనభృతి ఇచ్చి ఆదుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తు సోమవారం కలెక్టర్ బాధవత్ సంతోష్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు నష్టాలు ఉన్నాయని అన్నారు. బస్సుల్లో మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే ప్రయాణ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల ధనవంతులైన మహిళల ఉచిత ప్రయాణాన్ని నియంత్రించవచ్చని, నెలకు రూ.లక్షలు సంపాదించే మహిళా ఉద్యోగస్తుల ఉచిత ప్రయాణాన్ని కూడా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. దీనివల్ల ఆర్టీసీకి సగం నష్టం తగ్గుతుందని లేదంటే భూస్వాములకు రైతుబంధు లబ్ధి చేకూర్చినట్లుగానే మహాలక్ష్మి పథకం ద్వారా కూడా ధనవంతులైన మహిళలకు భారీ జీతాలు తీసుకునే మహిళలకు లాభం చేకూరుతుందని అన్నారు. బస్సులలో ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికులపై పడుతుందని, ఆటో కార్మికులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని అన్నారు. ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికులందరికీ ఆటో డ్రైవర్ల అందరికీ నెల నెల జీవనభృతి ఇచ్చి అందరిని ఆదుకోవాలి, ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణాన్ని సవరించిఅన్ని వర్గాలకు మేలు చేకూర్చే పథకంగా హేతుబద్ధీకరించాలని ధర్మసమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ నాయకులు జంగొపెల్లి రామస్వామి, నందిపాటి రాజు, జనంపెల్లి వెంకటేష్, మేడి రాజు, కల్లూరి క్రాంతికుమార్, సిద్దు, ఖాదర్, నాయకురాలు కళావతి పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనానికి దారి ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ సంఘ భవనానికి దారి లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని అంబేద్కర్ సంఘ నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు ముల్కల ప్రభాకర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 374లో పోన్కల్ శివారులో అంబేద్కర్ భవనం ఉన్నది ఆ భవనానికి ఎంపీడీఓ కార్యాలయం పక్క నుంచి వాటర్ ట్యాంక్ వరకు దారిని నిర్మించాలని కోరుతున్నామన్నారు. వాటర్ ట్యాంక్ పక్కనే ఉన్న హౌసింగ్ బోర్డ్‌కు సంబంధించిన షెడ్డు నిరుపయోగంగా ఉంది ఆ షెడ్డును తొలగిస్తే దారి సక్రమంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయం పక్క నుంచి అంబేద్కర్ భవనం నుంచి రామాలయం వరకు రోడ్డు వేయాలని సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు ప్రభుదాస్ రమేష్ సుధాకర్ నరసయ్య నారాయణ లక్ష్మణ్ దుర్గయ్య పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మందమర్రి

సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ ప్రజలని పార్టీ శ్రేణులను కోరారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 కాన్పూర్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఆవిర్భవించి నేటికి 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దున్నేవాడికే భూమి నినాదంతో పేద ప్రజలకు లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సీపీఐ కార్యకర్తలు తమ ప్రాణాలను అర్పించి స్వరాష్ట్రం కోసం కొట్లాడిన గొప్ప పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడే ఒకే ఒక్క పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. డిసెంబర్ 26వ తేదీన మంచిర్యాల జిల్లాలోని బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను మేధావులు, విద్యావంతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసుకున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు సోమవారం ఆ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని అన్నారు. గతంలో నేను కూడ ఇక్కడే చదువుకున్నాను అని గతంను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగభూషణం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-నస్పూర్

ప్రజాస్వామ్య పద్ధతిలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. సోమవారం ఎస్ఆర్పీ-3గనిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏరియా కార్యదర్శి నాతాడి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. గతంలో కూడా బీఆర్ఎస్ సింగరేణి యాజమాన్యం దాని అనుబంధ సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాజకీయ కుట్రతోని ఎన్నికల కాలయాపన నాలుగు సార్లు వాయిదా వేయించి, సామాజిక మార్పులు కనుమరుగైన ప్రభుత్వం గుర్తింపు కార్మిక సంఘం హోదా, అదే పద్ధతిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం దాని అనుబంధ సంఘమైన ఐఎన్టీయూసీ రాజకీయ కుట్ర తోనె వ్యవహరిస్తున్న కార్మిక సంఘాన్ని కార్మికులు ప్రశ్నించాలని కోరారు. కోల్ ఇండియా ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయుటకు కృషి చేస్తామని అన్నారు. అమూల్యమైన ఓటును కాగడా గుర్తుపై వేసి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్)ను ఆశీర్వదించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బొగ్గు గని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ప్రమోషన్ పాలసీలు, అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇస్తున్నామని, కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన విద్య కార్పొరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపినారు. ఈ సమావేశంలో బొంపల్లి రమేష్, కాంపల్లి తిరుపతి, పాగిడి శ్రీకాంత్, కే భీమయ్య మంచాల రమేష్, రాకేష్, కాల్వ రాజు, శ్రీనివాస్, మేడ వంశీకష్ణ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

• మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు



హాజీపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

నవతెలంగాణ-దండేపల్లి

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారి మండలానికి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలలో రెండు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఎవరైనా కమిషన్లు అడుగుతే ఇవ్వద్దని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంక్షేమ పథకాల విషయంలో పార్టీలు పక్షపాతం చూపించవద్దని అన్నారు. ధాన్యం విషయంలో తరుగు పెరగటం, అదనంగా తూకం వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలోనే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి, ఎంపీడీఓ మల్లేశం, నాయబ్ తహసీల్దార్ విజయ, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

లబ్ధిదారులు ఎవరికి లంచాలు ఇవ్వద్దు

హాజీపూర్ : ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఎవరికి లంచాలు ఇవ్వద్దని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు అన్నారు. సోమవారం హాజీపూర్ తహసీల్దార్ కార్యాలయంలో 114 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేశామని తెలిపారు. సంక్రాంతి నుండి ఇందిరమ్మ ఇళ్ళ పథకం ప్రారంభం అవుతుందన్నారు. నేను ఎమ్మెల్యే గా గెలిచిన మూడురోజుల నుండే ధాన్యం కొనుగోలుకు ఎక్కువ వడ్లు జోకడం ఆపానని అన్నారు. ఎల్లంపల్లి నీళ్ళు స్థానిక సాగు, తాగు నీటి కేటాయించిన తరువాతనే ఇతర ప్రాంతాలకు తేసుకుపోవలని అధికారులకు సూచించానని పేర్కొన్నారు. నియోజక వర్గ పరిధిలోని రైతులకు యాసంగికి త్రాగు నీరుఅందుతుందని అన్నారు. రాబోవు రోజుల్లో ఎల్లంపల్లి అవినీతిని తోడుతా, తిన్న వారిని కక్కిస్తా అని అన్నారు.ఎన్నికల సమయంలో నేను చేసిన ప్రతి వాగ్దానం నెరవేరుస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, తహసీల్దార్ సతీష్ కుమార్, వైస్ ఎంపీపీ రమాదేవి, సర్పంచులు పొట్టాల సుమలత, లక్ష్మీ, మల్లేష్, మధుసూధన్ రెడ్డీ, గోళ్ళ శ్రీనివాస్, కొట్టే మహేందర్, ఎంపీటీసీలు ఓడ్డే బాలరాజు, బాపు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : మహిళల ఆర్థిక, అభివద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ముఖ్య ధ్యేయం అని మంచిర్యాల ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం లక్షెట్టిపేట మున్సిపాలిటీ, మండలంలోని కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, ఎంపీపీ అన్నం మంగ-చిన్నన్న, మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింతా అశోక్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ షాహిద్ అలీ పాల్గొన్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూని గెలిపించాలి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సంస్థ పరిరక్షణకు గుర్తింపు ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)ని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. సింగరేణిలో డిసెంబర్ 27వ తేదీన జరగబోవు గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఐటీయూ తరపున ఆర్కే-7గనిలో నిర్వహించిన గేటు మీటింగ్‌లో పాల్గొని ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల గతంలో లక్ష మంది ఉన్న కార్మికులు నేడు 40 వేలకు తగ్గిపోయారని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య 22 వేలకు పైగా పెరిగిందని అన్నారు. ఓపెన్ కాస్ట్‌లో గాని, అండర్ గ్రౌండ మైన్స్‌లో గాని ప్రయివేటీకరణ, కాంట్రాక్ట్ విధానాలు సింగరేణిలో అమలు కావడానికి గుర్తింపు సంఘాలుగా పని చేసిన యూనియన్లే కారణమని విమర్శించారు. బీఆర్ఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అసమర్థత వల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.28 వేల కోట్ల బకాయిలు రాబట్టడంలో టీబీజీకేఎస్ సంఘం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రకాష్, యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు బాలాజీ, బ్రాంచ్ కోశాధికారి చంద్రశేఖర్ , ఫిట్ సెక్రటరీ శ్రీధర్, శ్రీనివాస్, అజయ్ భగవనరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

గీతా జయంతి నిర్వహణకు సాయం

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని రోటిగూడ గ్రామంలో ఉన్న గీతాశ్రమంలో గీతా జయంతి, వార్షికోత్సవాల నిర్వహణకు జడ్పీటీసీ చంద్రశేఖర్ ఆర్థిక సాయం అందజేశారు. రోటిగూడ గీతాశ్రమంలో ఈ నెల 22వ తేదీన వైకుంఠ ఏకాదశి, గీతా జయంతి, వార్షికోత్సవాలు జరగనున్నాయి. దీంతో ఆశ్రమ ప్రధాన పూజారి మౌనస్వామి సోమవారం జడ్పీటీసీని కలిశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల నిర్వహణకు 50 కిలోల బియ్యం బస్తా, రూ.2116ల నగదు సాయం అందజేశారు. కార్యక్రమంలో రోటి గూడ ఎంపీటీసీ కొంతం శంకరయ్య జన్నారం బీజేపీ నాయకులు మధుసూదన్ రావు టీఆర్ఎస్ జిల్లా నాయకులు భరత్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకులంలో విద్యార్థులకు ప్రిన్సిపల్ సురేష్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులం ప్రధాన కార్యాలయం నుంచి 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా రూపొందించి గురుకులాల్లో సరఫరా చేశారన్నారు. అందించిన స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్ అందజేసిందన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు సమయాన్ని వృదా చేయకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓంకార్ కృష్ణ, పద్మ, ప్రియాంక, సచిందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భంగా మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో మహిళలకు ఆటల పోటీలు త్రో బాల్, బాల్ ఇన్ బాస్కెట్, బాంబే బ్లాస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచిన మహిళలకు డిసెంబర్ 23న సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేస్తామని పీఎం శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం ఎండీ ఆసిఫ్, సంక్షేమ అధికారులు భార్గవ్, వంశీ పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనకు ఎంపిక పోటీలు

నస్పూర్ : సింగరేణి ఆవిర్భావ నోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనకు ఎంపిక పోటీలను సోమవారం సీసీసీలోని ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించారు. ఎంపిక పోటీలలో సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల, సింగరేణి ఉన్నత పాఠశాల వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపిక పోటీలకు డీజీఎం(ప) అరవింద్ రావు, ఎంపిక కమిటీ సభ్యులు శ్యాంసుందర్, డీవై పీఎం పాలకుర్తి రాజు, సీనియర్ పీఓ కాంతారావు, ఎస్ఆర్పీ 3,3ఏ గని సంక్షేమ అధికారి ఎండీ గౌస్ పాషా, సృజన్ పాల్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో జీవకోటి మనగడ

• మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్



పర్యావరణ పరిరక్షణతోనే జీవకోటి మనగడ ఆధారపడి ఉంటుందని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సోమవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో భారత పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన తెలంగాణ రాష్ట్ర నేషనల్ కోర్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ సందేశంతో రూపొందించిన బట్ట సంచులను అదనపు కలెక్టర్ బి.రాహుల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ పర్యావరణ మిత్ర బట్ట సంచులను వాడాలని తెలిపారు. పర్యావరణం, జీవకోటి మనుగడకు పెను ముప్పుగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు పర్యావరణ మిత్ర బట్ట సంచులనే వినియోగించాలని, బజారుకు వెళ్లే ప్రతిసారి బట్ట సంచులను తీసుకెళ్లి మంచిర్యాలను సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని తెలిపారు. త్వరలో జిల్లాలో ఎంపిక చేసిన అన్ని యాజమాన్యాల గ్రీన్ కోర్ పర్యావరణ క్లబ్బులు గల ఉన్నత పాఠశాలలకు బట్ట సంచులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా సైన్సు అధికారి మధుబాబు, పర్యావరణ విద్య జిల్లా సమన్వయ కర్త గుండేటి యోగేశ్వర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'గని కార్మికుల ఐటి రద్దుపై వివక్ష ఎందుకు'

నస్పూర్ : కార్పొరేట్లకు పాత బాకీల పేరుతో రూ.లక్షల కోట్ల మాఫీ చేసే కేంద్ర ప్రభుత్వం, గని కార్మికుల ఐటెం రద్దుపై వివక్షత ఎందుకు చూపుతుందని టీజీఎల్బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా ప్రశ్నించారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఓపెన్ కాస్ట్‌లో విప్లవ సంఘాల కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ విప్లవ కార్మిక సంఘాల కూటమి చక్రంలో సుత్తి గుర్తుకే గని కార్మికులు ఓటు వేయాలని కోరారు. ఉపాధి అవకాశాలు కల్పించలేని సోలార్, విద్యుత్, నైని ప్రాజెక్టులు ఎవరి కోసం ఉన్నాయని అన్నారు. కమిషన్ల కోసమే ఓపెన్ కాస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు లక్షల్లో వేతనాలు తీసుకుంటూఐటీ కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రయివేటీకరణ కాంట్రాక్టీకరణను తరిమికొట్టాలని అన్నారు. పాలక ప్రభుత్వాలతో వంత పాడుతూ సింగరేణి బొగ్గు పరిశ్రమను కాపాడే జాతీయ సమ్మెకు పిలుపులు ఇవ్వలేని జాతీయ కార్మిక సంఘాలను తిరస్కరించాలని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో జీఎల్బీకేఎస్ రాష్ట్ర నాయకులు రామన్న, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మేకల పోచ మల్లు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌సీసీ శిక్షణ శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని పోలీసు శిక్షణ కేంద్రంలో గత పది రోజులుగా కొనసాగుతున్న ఎన్‌సీసీ 32 బెటాలియన్ ఉమ్మడి వార్షిక శిక్షణ శిబిరం ముగిసింది. సోమవారం ముగింపు సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించిన వివిధ శిక్షణాల్లో రాణించి వారికి కల్నాల్ వికాస్ పతకాలను అందించారు.



ముందుగా కెడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కెడెట్లకు పలు సూచనలు చేశారు. శిక్షణాల కాలంలో కెడెట్లు నేర్చుకున్న వాటిని మరిచిపోవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ శిక్షణాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ జగ్‌రాం, కెప్టెన్ అశోక్, కెప్టెన్ ఐలయ్య, ఎఫ్ఎ పూర్ణచందర్, నాగశ్రావణి, వందన, మధు రావ్ ఉన్నారు.

షీటీం పనితీరుపై అవగాహన

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రంలోని కస్తూర్బ పాఠశాలలో విద్యార్థినీలకు షీ టీం పనితీరుపై ఏఎస్సై సమలత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై సుమలత మాట్లాడుతూ మహిళలు అపద సమయంలో డయల్ 100 లేదా షీ టీం నెంబర్ 8712659500కు సంప్రదించాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ నవిత, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.



సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి



నవతెలంగాణ-నిర్మల్

సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని ఎస్పీ సీహెచ్. ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జీలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి పోలీసుల గౌరవం మరింత పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల చట్టరీత్యా చర్యలుంటాయన్నారు. నిర్భయంగా స్టేషన్‌లో ధరాఖాస్తు చేసుకునేల వాతావరణం కల్పించాలన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనబడిన, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. జిల్లా వాట్సప్ నెం.8712659599కు సమాచారం అందించాలని కోరారు.

గ్రామాలకు బస్సు సర్వీసులను విస్తరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్

నవతెలంగాణ-నిర్మల్

నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, ప్రతి మహిళ సద్వినియోగం చేసుకునేల గ్రామాలకు బస్స సర్వీసులను విస్తరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. సోమవారం సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంచిందన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీల్లో భాగంగా రెండు వాగ్దానాలను తక్షణం అమలు చేయటం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో సుమారు నాలుగువేల గ్రామాలకు నేటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదన్నారు. దాని కారణంగా గ్రామీణ నిరుపేద మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవడం లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు మాత్రమే పరిమితం చేయడంతో దూరప్రయాణం చేసే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పరిమితంగానే అందుబాటులో ఉంటుందన్నారు. బస్సు సౌకర్యం లేని ప్రతి గ్రామానికీ బస్సు సౌకర్యం కల్పించాలనీ కోరారు. గుర్తింపు కార్డు సమస్య వల్ల ఏండ్ల తరబడి ఇక్కడ పనిచేస్తున్న వలస కూలీలు, గుర్తింపు కార్డు లేని పేద కుటుంబాల మహిళలకు ఆటంకం కాకుండా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఉపయోగమైనప్పటికీ, ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయటం ముఖ్యమన్నారు. ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్నం భోజనం, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, ఐకేపీ వీఓ, ఫీల్డ్ అసిస్టెంట్స్, బాసర ట్రిబుల్ ఐటీ కార్మికుల సమస్య పరిష్కరించాలన్నారు. కార్మికుల కనీసం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు రెగ్యులర్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి బి.లలిత, జిల్లా కమిటీ సభ్యులు కాల్మెంట్ వెస్లీ, సుగుణ, నంద, సుమన్ బాయి, పిరాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం



నవతెలంగాణ-ముధోల్

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే ఎస్టీయూ లక్ష్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు భూమన్న యాదవ్ అన్నారు. మండలంలోని చించాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, పోషకులు, గ్రామస్తుల కోరిక మేరకు తిరిగి పాఠశాలను తెరిచినందుకు జిల్లా విద్యాధికారికి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపాలని కోరారు. పాఠశాలలో వర్క్ అడ్జెస్ట్ కింద ఇతర పాఠశాలలకు వెళ్లిన మిగతా ఉపాధ్యాయులను తిరిగి వచ్చేలా డీఈఓను విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగభూషన్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రవి జాదవ్, నన్నం రాజేశ్వర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు టి.రమేష్, జిల్లా బాధ్యులు రామగౌడ్, గంగాధర్, రాజశేఖర చారి, సర్పంచ్ సంగీత మరిబా, కోఆప్షన్ మెంబర్ శివాజీ, పాఠశాల కమిటీ చైర్మెన్ శంకర్, పోషకులు పాల్గొన్నారు

క్రీడలతోనే మానసికోల్లాసం

- ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి
- జిల్లాస్థాయి పోలీసు క్రీడలు ప్రారంభం



శాంతి కపోతాల బెలూన్స్ వదులుతున్న ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు క్రీడలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ క్రీడలలో జిల్లాస్థాయిలో ఐదు బృందాలు పాల్గొంటున్నాయని అన్నారు. వాటిలో ఆదిలాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్, స్పెషల్ పార్టీ, క్యూఆర్టి, ఆదిలాబాద్ సబ్ డివిజన్, ఉట్నూర్ సబ్ డివిజన్, ఆదిలాబాద్ హోంగార్డ్ టీం ఉన్నట్లు తెలిపారు. ముందుగా జాతీయపతాకాన్ని ఆవిష్కరించి ఐదు బృందాలచే పరేడ్ నిర్వహించి పరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తున్న ఆర్ఐ నవీన్, ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం గాలిలోకి శాంతి కపోతాలను బెలూన్లను ఎగురవేసి క్రీడాకారులచే ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు శారీరక ధృఢత్వం చాలా ముఖ్యమైనదని దాన్ని కాపాడాలంటే క్రీడలతోని సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లాస్థాయి క్రీడలలో ఐదు బృందాలు వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, బ్యాట్‌మెంటన్ (సింగిల్ అండ్ డబుల్), అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్ అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ఉత్సాహంగా జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటున్న ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆదిలాబాద్ ఏఆర్ హెడ్‌క్వాటర్స్, ఉట్నూర్ సబ్ డివిజన్ మధ్య కొనసాగిన వాలీబాల్ క్రీడను స్వయంగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ క్రీడను వీక్షించారు. కార్యక్రమంలో డీఎస్పీ డీసీఆర్బీ, సీహెచ్ శ్రీనివాస్ జి.ఇన్స్‌పెక్టర్లు ఏ.అశోక్, కె.నరేష్ కుమార్, ఈ.భీమేష్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు టి.మురళి, స్వామి, నవీన్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, రిజర్వ్ సిబ్బంది, సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన చించాల ఉన్నత పాఠశాల



నవతెలంగాణ-ముధోల్

మండలంలోని చించాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుమారు మూడు నెలల తర్వాత ప్రారంభమైంది. 9, 10 తరగతిలో విద్యార్థులు తక్కువ ఉన్నారనే కారణంగా ఎడ్‌బిడ్ పాఠశాలకు 6 నుంచి 10వ తరగతి వరకు పంపారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 6, 7, 8 తరగతులలో విద్యార్థులున్న పాఠశాల కొనసాగించక పోవడంపై గ్రామస్తులు, పోషకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను కొనసాగించాలని ఇటీవల వారు ఉన్నతాధికారులకు విన్నవించారు. చించాలలోనే పాఠశాల కొనసాగించాలరనే వ్యక్తం అవడంతో జిల్లా విద్యాధికారి స్పందించి పాఠశాలను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఎంఈఓ మైసాజీ ఉన్నత పాఠశాలను సందర్శించి పారంభించారు. దీంతో పాటు ఇది వరకు వర్క్‌అడ్జస్ట్ కింద ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుల్లో ప్రస్తుతం ఇద్దరు ఉపాధ్యాయులు తిరిగి పాఠశాలకు పంపుతున్నట్టు ఎంఈఓ తెలిపారు. పాఠశాలను తిరిగి ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

దత్తాత్రేయ 15వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

తాంసి మండలం గిరిగాం గ్రామంలోని శ్రీ గురు దత్తాత్రేయ దేవాలయ 15వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం ఆలయ నిర్వాహకులతో కలిసి జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 25, 26వ తేదీల్లో ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా జరపనున్నట్లు తెలిపారు. సాముహిక హోమం, కుంకుమార్చన వంటి కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-నిర్మల్

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి వినతులపై ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చదువుతోనే అత్యున్నత శిఖరాలు

- ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రకాష్ రాథోడ్ ఐఆర్ఎస్



నవతెలంగాణ-కుభీర్

చదువుతోనే అత్యున్నత స్థానాలు అధిరోహించవచ్చని ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రకాష్ రాథోడ్ ఐఆర్ఎస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల వసతి గృహంలో ఆయన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో పాఠశాల అధ్యాపకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులచే సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన జీవితంలో ఎన్నో ఆటంకాలు, ఆపదలు వచ్చినా విద్యని నమ్ముకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించానని అన్నారు. విద్యార్థులకు ఆంగ్ల భాషలో మాట్లాడేందుకు వారికి అవసరమైన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు రాథోడ్ ప్రకాష్ సురేఖ దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల మండలం నుంచి ఆదాయ పన్ను శాఖ అధికారిగా పదోన్నతులు పొందిన ప్రకాష్ మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మరిన్ని మంచి పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జావిద్ ఖాన్, బషీర్, హైమద్, కొట్టే హనుమండ్లు, అంజాద్, షేక్ అబ్దుల్ బారి, రాథోడ్ జైరాం విలాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్మరాం పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష



నవతెలంగాణ-భైంసా

ప్రభుత్వశాఖల పనితీరుపై ఎమ్మెల్యే రామారావు పటేల్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మొదట పంచాయతీరాజ్ శాఖ ప్రగతిపై సమీక్షించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. భారీ వర్షాలతో రోడ్లు కొట్టుకుపోవడంతో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామీణ రోడ్ల పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఇరిగేషన్‌శాఖ అధికారులతో సమావేశం చేపట్టి, సిరాల ప్రాజెక్టు పనులు త్వరిగతిన చేపట్టేలా చర్యలు చేపట్టాలని అన్నారు. తెగిపోయిన చెరువులు, ఎత్తిపోతల పథకాల సమస్యలపై ఆయన అధికారులతో అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ అధికారులతో సమావేశమై గ్రామాల వారీగా నీటి సమస్యపై చర్చించారు. ఇట్లా రూపాయలు వెచ్చించి భగీరథ పనులు చేపట్టిన ప్రజలకు నీరందడం లేదని, ప్రతి ఇంటికి తాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం ఆర్ అండ్ బి శాఖ అధికారులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే నివాసానికి వచ్చి పలు సమస్యలను విన్నవించారు. మెదన్‌పూర్ గ్రామస్తులు తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రాన్ని అందించారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి జోగు దంపతుల పూజలు

నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

ఆదిలాబాద్‌లోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య సోమవారం అట్టహాసంగా కొనసాగాయి. ఈ వేడుకల్లో వందలాది జంటలు స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొనగా ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న ఆయన సతీమణి రమాదేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి జోగు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, వేణు యాదవ్, బెల్లూరి అయ్యప్ప అధ్యక్షులు శ్రీ కుంబోజి సూర్యకాంత్ స్వామి, ఆలయ ప్రధాన కార్యదర్శి శ్రీ దాముక రవీందర్, ఆలయ వ్యవస్థాపక సభ్యులు శ్రీ తాటిపెల్లి శివప్రసాద్, గురుస్వామి ఆలయ తంత్రి సాయికృష్ణ దుబే గురుస్వామి, ఆలయ మాజీ ప్రధాన కార్యదర్శులు గురుస్వామి శ్రీ చందగణేష్ గురుస్వామి, ఆలయ కోశాధికారి శ్రీ టీంగం నరేష్ గురుస్వామి, దిలీప్ గురుస్వామి బృందం పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



మహిళలకు రుణాల చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ-కుభీర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న మహిళ సంఘాలు, నిరుద్యోగ యువతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌కె ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రుణమేళా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుభీర్ మండలంలో ఉన్న 35 మహిళ సంఘాల గ్రూప్‌లకు రూ.2 కోట్ల 44లక్షల రుణాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు సంఘాల ఆధ్వర్యంలో రుణాలను తీసుకొని వారి అభివృద్ధికి ఉపయోగించుకునేలా చూడాలన్నారు. అదే విధంగా తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా విడతల వారిగా రుణాలను చెల్లిస్తే మరింతగా అధిక మొత్తంలో రుణాలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. దీంతో మహిళలు రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, అడిషనల్ డీఆర్డీఓ మాయ బ్యాంక్ మేనేజర్‌లు కుభీర్ ఐకేపీ ఏపీఎం రమేష్, మహిళ సంఘాల అధ్యక్షురాలు ఉన్నారు.

సంఘం అభివృద్ధితో మరిన్ని సేవలు



నవతెలంగాణ-తాంసి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధితో రైతులకు మరిన్ని సేవలు అందిస్తామని డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ అడ్డి బోజారెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఉమ్మడి తాంసి మండలంలోని గిరిగామ, కప్పర్ల, కరంజి గ్రామాల్లో రూ.20లక్షల చొప్పున నిధులతో నూతన గిడ్డంగుల నిర్మాణం చేపట్టే విషయాలపై చర్చించారు. రైతులు తమ రుణాలను చెల్లించి, కొత్త రుణాలు పొందాలని అన్నారు. అదేవిధంగా సహకార సంఘం అందిస్తున్న పలు రకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక రైతుకు అన్ని రకాల రుణాలు అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ సీఈఓ కేశవ్, వైస్ చైర్మెన్ ధనుంజయ్, డైరెక్టర్‌లు బుజ్జన్న, అశోక్ రెడ్డి, రమేష్, సర్పంచ్ సదానందం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-భైంసా

కార్మిక సంక్షేమ మండలి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కార్మికులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించాలని ట్రస్మా గౌరవ అధ్యక్షులు జాదవ్ పుండలిక్ రావ్ పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి నుంచి కల్పించే సదుపయాలను తెలియజేయాలన్నారు. వాటి గురించి తెలియక కార్మికులు నష్టపోతున్నారన్నారు. పథకాలపై అవగాహన లేక లబ్దిపొంద లేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా కార్మిక శాఖ అధికారులు ఈ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు.

అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూజలు

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని సుంకిడి గ్రామంలోని అయ్యప్ప ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష క్రమశిక్షణ గల దీక్షగా అని అన్నారు. అయ్యప్ప దీక్షతో శరీరంలోని మలినాలను తొలగించి, మెదడును తేజస్సు చేస్తుందన్నారు. నేటి సమాజంలోని ప్రజలు మానవసేవయే మాధవ సేవగా భావించాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్, గ్రామ సర్పంచి మహేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, కిరణ్, అభిరామిరెడ్డి, ఆశన్న యాదవ్, చంటి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, దీపక్, కరుణాకర్‌రెడ్డి, మేకల రవికాంత్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కుమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

పాఠాలు బోధించిన ఎమ్మెల్యే పాల్వాయి

నవతెలంగాణ-కౌటాల



సిర్పూర్ ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారిగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పాల్వాయి హరిష్ బాబు సందర్శించారు. ఎంఈఓ సోమయ్య, హెచ్ఎం నారాయణసింగ్ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకొని వంద శాతం ఉత్తీర్ణత తీసుకురావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు జీవశాస్త్రంపై పాఠాలు బోధించి విద్యార్థులను ఉత్తేజ పరిచారు.

ఆదమరిస్తే.. అంతే..!

నవతెలంగాణ-కెరమెరి



రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఖైరి గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రానగర్ గ్రామ సమీపంలో రోడ్డు కోతకు గురై కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది. కోతకు గురైన చోట పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా నిషాని నుండి కెరమెరి వరకు ఈ దారి గుండా వందలాది వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. గుంత వద్ద ప్రమాదం పొంచి ఉన్న ఎవరు పట్టించుకోవడం లేదు. పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకముందే కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-కౌటాల

పేదలకు రాయితీపై ప్రతినెల ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంత మంది ధనార్జనే ధ్యేయంగా వినియోగదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్, శ్యాంలాల్ తలోడి క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నారు. సుమారుగా 10 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నట్టు వారు తెలిపారు. నిందితులు అడ్లూరి గోపాల్, అడ్లూరి ఆశాలు, కామెర దేవాజీ, పొరిశెట్టి అంజయ్య, సత్పుటె కిశోర్, గొర్కుటె భీమయ్యపై కేసు నమోదు చేశామన్నారు. వారిని విచారించగా వివిధ ప్రాంతాలకు చెందిన తెల్ల రేషన్‌కార్డు దారుల నుండి పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి మహారాష్ట్రలో అధిక ధరకు అమ్ముతున్నట్టు తెలిపారన్నారు. పీడీఎస్ బియ్యంతో వ్యాపార లావాదేవీలు జరిపితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓటరు నమోదు చేయించాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

18 సంవత్సరాలు నిండిన వారందరికి ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రైతు వేదికలో బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్లి 18 ఏండ్లు నిండిన వారందరికి ఓటు హక్కు కల్పిస్తూ గతంలో ఉన్న ఓటర్ల పేరు మార్పులు సరిచేయాలని ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న మార్పులు చేర్పులు ఉన్న వాటిని కూడా సరిచేయాలని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు.

దహెగాంలో..

దహెగాం: మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఎల్‌ఓలకు ఓటరు నమోదు కార్యక్రమంపై డిప్యూటీ తహసీల్దార్ లలిత సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సరిచేయాలని అన్నారు. గ్రామాల్లో గ్రూపుల వారీగా ఓటరు జాబితాను తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు నాందేవ్, శృతితో, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉండాలి

నవతెలంగాణ-దహెగాం

ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉండి సేవలందించాలని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే వారికి అన్నివేళల న్యాయం అందించాలని సూచించారు. ఆయన వెంట కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు ఉన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంపీపీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని అర్‌అర్ కాలనీలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎంపీపీ అరిగేల మల్లికార్జున్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఇటీవల పాఠశాలను సందర్శించిన ఎంపీపీ విద్యార్థులకు సరిపడా దుప్పట్లు లేక చలి తీవ్రతతో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని విద్యార్థులు ఎంపీపీ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సొంత ఖర్చులతో విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా పెరగడంతో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, ఎంఈఓ మనుకుమార్, కార్యదర్శి వంశీ క్రిష్ణ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని కొండపెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం బీజేపీ నాయకులు ఆసిఫాబాద్ డీపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబును కలిసి కొండపెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా చూడాలని విన్నవించగా డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని తెలియజేసినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్, భుజంగరావు, గణపతి, ఇస్తారి పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని రైతువేదికలో సోమవారం బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని డిప్యూటీ తహసీల్దార్ సరిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫారం 6, ఫారం 7ను సరిగా రాసే విధానాన్ని, గ్రామాల్లో మరణించిన వారి ఓటును తొలగించాలని, నూతన ఓటర్లను నమోదు చేసుకొనేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు సురేష్, భూపాల్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ఈ నెల 20వ తేదీన మండలకేంద్రంలోని రైతువేదికలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ గంగాసింగ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు నివేధికలతో రావాల్సిందిగా ఆయన కోరారు.

కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాసం..?

- మంతనాలు సాగిస్తున్న మెజార్టీ కౌన్సిలర్లు



కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మెన్ సద్దాం హుస్సేన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే మెజార్టీ కౌన్సిలర్లు పలుమార్లు సమావేశమై చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఆరు నెలల క్రితమే చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు ప్రయత్నించినా, ఒక ప్రజాప్రతినిధి సూచన మేరకు ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం మెజార్టీ కౌన్సిలర్లు ఖచ్చితంగా అవిశ్వాసం పెట్టేందుకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మెజార్టీ కౌన్సిలర్లు బలపర్చే నాయకుడు ఓడిపోవడం, ఓడిపోయిన నాయకుడు ఇపుడు కూడా చైర్మెన్‌పై అవిశ్వాసాన్ని వ్యతిరేకిస్తున్నా కౌన్సిలర్లు మాత్రం వినడం లేదని సమాచారం. చైర్మెన్‌పై అవిశ్వాసం వద్దని ఆ మాజీ ఎమ్మెల్యే గట్టిగా చెప్పకుండా తూతూ మంత్రంగా చెప్పి వదిలేయడంతో కౌన్సిలర్లు కూడా చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టాలని గట్టిగా నిర్ణయించుకొని ఇప్పటికే అవిశ్వాసం నోటీసు తయారు చేసినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కే బలం కాగా కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా, అత్యధికంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లే ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికలలో 22 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలుపొందగా, ఆరుగురు కాంగ్రెస్, ఇద్దరు స్వతంత్ర్య అభ్యర్థులు గెలుపొందారు. ఆరుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు, ఒక స్వతంత్ర్య అభ్యర్థి కూడా తర్వాత బీఆర్ఎస్‌లో చేరడంతో మున్సిపల్ పాలకవర్గం ఏకపక్షంగా మారింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముగ్గురు కౌన్సిలర్లు బీఎస్‌పీలో చేరగా, మిగిలిన వారంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికల అనంతరం చైర్మెన్ ఎన్నిక సమయంలో ప్రస్తుత మున్సిపల్ చైర్మెన్ సద్దాంహుస్సేన్, వైస్ చైర్మెన్ ఆర్ గిరీష్‌కుమార్‌ల మధ్య చైర్మెన్ పదవికి పోటీ ఏర్పడింది. మొదటి మూడు సంవత్సరాలు సద్దాంహుస్సేన్‌కు, తర్వాతి రెండు సంవత్సరాలు గిరీష్ కుమార్‌కు పదవి ఇవ్వాలని అప్పటి ఎమ్మెల్యే కోనప్ప సమక్షంలో ఒప్పందం కుదిరినట్లు పట్టణంలో జోరుగా చర్చలు సాగాయి. మూడేళ్ల అనంతరం కూడా గిరీష్ కుమార్‌కు పదవి ఇవ్వకపోవడంతో ఆయన అలిగి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు కాస్త దూరంగానే ఉండడమే కాకుండా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాలలో అంత చురుకుగా పాల్గొనలేదనే విషయం కూడా తెలిసిందే. ఇపుడు అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో మళ్లీ అవిశ్వాసం చర్చ తెరమీదికి వచ్చింది. చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు బీఆర్ఎస్ పార్టీ వారే కావడం, మెజార్టీ కౌన్సిలర్లు కూడా ఆ పార్టీకి చెందిన వారే ఉండడంతో ఇది ఎంత మేరకు సక్సెస్ అవుతుందనే విషయంలో అనుమానాలు ఉన్నాయి. వీరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు మాజీ ఎమ్మెల్యే కోనప్ప ఏ మేరకు ప్రయత్నాలు చేస్తారు..? కౌన్సిలర్లు ఆయన మాటను విశ్వసించి అవిశ్వాస నోటీసు ఇవ్వకుండా ఉంటారా, లేక అవిశ్వాసం పెట్టేందుకే ముందుకు సాగుతారా అనేది చూడాల్సిందే.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జడ్పీ చైర్మెన్ ఎంపిక



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్మెన్ పదవికి కాగజ్‌నగర్ జెడ్పీటీసీ కోనేరు కృష్ణారావును ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి సి. పార్థసారధిని కలిసి ఫిర్యాదు చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జెడ్పీ చైర్మెన్ పదవిని ఎస్టీ మహిళకు కేటాయించారని, కాని జనరల్ కేటగిరీకి చెందిన కోనేరు కృష్ణారావును తాత్కాలిక చైర్మెన్‌గా ఎంపిక చేశారని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల సంఘం తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్మెన్ పదవికి ఎన్నికలు నిర్వహించి ఆ స్థానాన్ని ఎస్టీ మహిళను ఎంపిక చేయాలని కోరారు. ఆయన వెంట బీఎస్‌పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్, బీఎస్‌పీ నాయకులు ఉన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలి



నవతెలంగాణ-కౌటాల

వడ్ల కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండలంలోని సాండ్‌గాం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద తేమ శాతం పేరుతో ఎటువంటి కోత లేకుండా, దోపిడి లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, పూర్తి డబ్బులు చెల్లించాలన్నారు. అధికారులందరు రైతుల సేవలో నిమగ్నమై రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ రాజేష్, ఏపీఎం వెంకటరమణ, సర్పంచ్ దామోదర్, బీజేపీ నాయకులు బండి రాజేందర్ గౌడ్, ఏఈఓ సుకన్య పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయాలి...

సిర్పూర్(టి) : ఖరీఫ్ సీజన్‌లో వరిని పండించిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే వరిని కేంద్రాల్లో కొనుగోలు చేయాలని, దళారులు జోక్యం చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదని, రైతుకు ఎలాంటి నష్టం వాటిల్లిన పూర్తి బాధ్యత కొనుగోలు కేంద్రం సిబ్బంది వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని లోనువెల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం, రైస్‌మిల్లర్లు కుమ్మక్కై వరి కొనుగోలు చేసే సమయంలో కోతలు విధించి రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేశారని ఆరోపించారు. ఇందులో తహసీల్దార్ శ్రీనివాస్, ఏడీ రామకృష్ణ, జెడ్పీటీసీ నేరేటి సత్యనారాయణ సురేఖ, ఏపీఎం దుర్గయ్య, సీసీ రాజేష్ ఉన్నారు.

మెనిఫెస్టో హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మెనిఫెస్టో హామీలను అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కాంగ్రెస్ తమ మెనిఫెస్టోలో పొందుపరిచిందన్నారు. నిరుద్యోగులంతా కాంగ్రెస్‌కు అండగా ఉండి గెలిపించారని గుర్తు చేశారు. మెనిఫెస్టోలో చెప్పినట్లు డీఎస్సీతో పాటు, టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసి గ్రూప్-1, 2 పరీక్షలు షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిరుద్యోగులకు జీఓ నెం 317 తీసుకువచ్చి తీరని అన్యాయం చేసిందన్నారు. తక్షణం నూతన ప్రభుత్వం ఆ జీఓను రద్దు చేయాలని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లాలోని చాలా గ్రామాలలో రోడ్డు సౌకర్యం, తాగునీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిపై దృష్టి సారించి ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గెడం టీకానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం, జాడి శ్యామ్, దుర్గం నిఖిల్, జిల్లా సహాయ కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్, జిల్లా కోశాధికారి దుర్గం రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు చాపిడి శ్రావణి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు 24 మంది ఎంపిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ క్రీడా పోటీలలో 24 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సట్ల శంకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో నిర్వహించిన పోటీలను అంజనీపుత్ర ఎస్టేట్ చైర్మన్ పిల్లి రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేలా తయారు చేయాలన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సట్ల శంకర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలకు 80 మంది హాజరయ్యారని తెలిపారు. వీరిలో 24 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేష ట్రెజరర్ గుండం లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోసరి మహేష్ చంద్ర, ఎటీడీఓ క్షేత్రయ్య, ఎస్టీఎఫ్ సెక్రటరీ పి.సాంబశివరావు, ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ బండ మీనారెడ్డి, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, అథ్లెటిక్ శిక్షకుడు విద్యాసాగర్, పీఈటీ స్వప్న పాల్గొన్నారు.

కళాశాల ఆవరణలో చెట్లను నరికేసిన గుర్తుతెలియని వ్యక్తులు

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ప్రభుత్వ కళాశాల వెనుకాల తోటలోని ఏడు చెట్లను ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు నరికేశారు. సెలవు రోజు కావడంతో ఈ గాతుకానికి పాల్పడినట్టు తెలుస్తోంది. పశువుల మేత కోసమే పశువుల కాపరులే తోటలో ఏపుగా పెరుగుతున్న చింతచెట్లను నరికివేశారా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏఎస్సై పోశెట్టి సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. సీసీ ఫుటేజ్ పరిశీలిస్తే దుండగుల వివరాలు తెలుసుకొనే అవకాశముందని, కళాశాల వెనుకాల ఖాళీ స్థలంలో గత ఐదేండ్ల క్రితం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 200 చెట్లను నాటి వాటిని కాపాడడం జరుగుతుంది. ప్రస్తుతం అవి ఏపుగా పెరిగాయి. చెట్లను నరికివేతకు పాల్పడిన దుండగులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-కౌటాల

ఆర్థిక అక్షరాస్యతపై కౌటాల శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి సోమవారం మండలంలోని తలోడి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలపై అవగాహన కల్పిస్తూ బీమా పథకాలు, సైబర్ క్రైమ్ ద్వారా జరిగే మోసాల గురించి తెలియజేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు క్షేత్రాధికారి మనోహర్, అకౌంటెంట్ రాజేష్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎంఎల్ రాజు, మహిళా సంఘాల సీసీ వెంకటేశ్, బ్యాంకు మిత్ర నీరజ, సోల్ల బాపు, సంతోష్ పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం అప్పులు చేశాం ఆర్థిక తోడ్పాటు అందించండి



నవతెలంగాణ-జైపూర్

2019 సంవత్సరంలో గ్రామ పంచాయతీ సర్పంచులుగా ఎన్నికైనప్పటి నుండి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అప్పులు చేసిన తమకు ప్రభుత్వ పరంగా ఆర్థిక తోడ్పాటు అందించాలని మండల సర్పంచులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు రాసిన బహిరంగ లేఖను గుర్తు చేశారు. పదవీ కాలంలో ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి చేపట్టిన అభివృద్ధి పనుల నిర్వాహణలో రూ. లక్షల్లో అప్పు చేయాల్సి వచ్చిందన్నారు. నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేసిన బిల్లులు చెల్లించలేదన్నారు. జీపీ అవసరాల కోసం ట్రాక్టర్, ట్రాలీ, వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేయాలన్న నిబంధనతో కొనుగోలు చేసిన ట్రాక్టర్‌కు నెలసరి కిస్తీలు, రోజు వారి నిర్వాహణ కోసం నెలనెల అప్పు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. మిషన్ భగీరథ నీరు రాక గ్రామాల్లో వేసిన బోర్ల ద్వార నీటిని సరఫరాకు విద్యుత్ బిల్లులు జీపీకి వచ్చాయన్నారు. 2018 సంవత్సరం చట్టం ప్రకారం ఉప సర్పంచ్ లింకుతో చెక్ పవర్ ఇవ్వడం ద్వార సుమారుగా సంవత్సర కాలం సమస్యగా కొనసాగిన తీరును ప్రభుత్వం గుర్తించాలని కోరారు. గ్రామ పంచాయతీల పరిధిలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులో ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి సర్పంచుల సమస్యలపై సానుకూలమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు లింగారెడ్డి, సమ్మయ్య, సారయ్య. ఆవిడపు గణేష్, వెంకటేశ్ గౌడ్, మల్లాగౌడ్, పందరి పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి




నవతెలంగాణ-జైపూర్

సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగాలు స్థానికులకు మాత్రమే ఇవ్వాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. గతంలో సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగాలు స్థానికులకు మాత్రమే ఇచ్చిన సంధర్భాన్ని గుర్తు చేశారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్నప్పుడు స్థానిక నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జీఓ ప్రకారం 2009 నుండి 2014 వరకు సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగాల్లో స్థానికులే కొనసాగినట్టు సీఎంకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్క్యూలర్‌ను పక్కన పెట్టి స్థానికేతరులను భర్తీ చేస్తూ స్థానికులకు అన్యాయం చేసిందన్నారు. సింగరేణి అభివృద్ధికి విలువైన భూములు సమకూర్చిన స్థానికులకు అన్యాయం చేయడం సరికాదని, సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ అవసరాల కోసం పరిసర గ్రామాల వారు తమ వ్యవసాయ భూములను వదులకున్నారని గుర్తు చేశారు. భూగర్భ గనులు, ఉపరితల గనులు, విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో భూములను నష్టపోతూ వాయు, ధ్వని కాలుష్యంతో వ్యాదుల బారిన పడుతున్న స్థానికులకు అవకాశం ఇవ్వకుండా గత ప్రభుత్వం ఇక్కడి నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించిందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలో స్థానికులకు జరుగుతున్న అన్యాయం, గత ప్రభుత్వం స్థానికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుతో ఉపాధి, ఉద్యోగావకాశాలు కోల్పయిన స్థానికుల స్థితిగతులను వివరించినట్లు తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని శివలింగాపూర్ గ్రామంలో సోమవారం ఎస్సై మధూకర్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో క్రిస్‌మస్ పండుగ సందర్భంగా ఆదిలాబాద్ డయాసిస్ బిషప్ ప్రిన్స్ ఆంథోని పేదలకు దుప్పట్లు పంపిణీ కోసం 50 మందికి అందజేయడానికి ఎస్సైకి అందించారు. సోమవారం వాటిని పేద వృద్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్ఫంట్ క్యాథలిక్ చర్చి ఫాదర్ సోమ్ థోమస్, బీఆర్ఎస్ నాయకుడు నహీంహైమద్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఆదిలాబాద్‌కు మార్చడం సరికాదు

నవతెలంగాణ-బేల

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఆదిలాబాద్‌కు మారుస్తున్నట్టు కాకతీయ యూనివర్సిటీ అధికారులు తెలపడం పట్ల వారిపై ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీష్ తప్పు పట్టారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేలలో కొనసాగిన డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యే 1, 3, 5 సెమిస్టర్లకు కాకతీయ యూనివర్సిటీ అధికారులు అనాలోచిత నిర్ణయంతో తొలగించడం సరికాదన్నారు. ఇక్కడి డిగ్రీ విద్యార్థులు 32 నుంచి 50కిలో మీటర్ల దూరంలోని జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయాలంటే తీవ్ర ఇబ్బంది కరంగా మారనుందని తెలిపారు. ఒకేసారి బేలలో, మరోసారి ఆదిలాబాద్‌లో పరీక్ష కేంద్రాన్ని మార్చుతూ అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే యూనివర్సిటీ అధికారులు స్పందించి పునరాలోచించి డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని బేలలో శాశ్వతంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రీతం, నవనీత్, సాయి, సూరజ్, జిత్తు, జతిన్, వంశిరెడ్డి, పాల్గొన్నారు.

ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల (బోథ్)లో సోమవారం విస్తృతోపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. వృక్ష శాస్త్ర అధ్యాపకులు డా. వెల్మల మధు పాల్గొని ఔషధ మొక్కల ప్రాముఖ్యత, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఔషధ మొక్కల ఉపయోగం భావితరాలకు చేరాలంటే వాటి సంరక్షణ, ఔషధాలు తయారు చేసే విధానం వాటిని ఉపయోగించే విధానంపై సలహాలు, సూచనలు విద్యార్థులకు తెలియజేశారు. వృక్ష వర్గీకరణ ప్రాముఖ్యత హెర్బేరియం తయారు చేయు విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న, వృక్ష శాస్త్ర అధ్యాపకులు శ్రీమన్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకాన్ని సవరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహిళల ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ అన్నారు. సోమవారం కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ప్రజావాణిలో కలిసి వినతిపత్రం అందజేశారు. గణేష్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేదల మహిళలకు, అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన పురుషులకు కూడా ఉచిత ప్రయాణాన్ని సౌకర్యాలం కల్పించాలన్నారు. రూ.లక్ష జీతం కలిగిన మహిళలకు ఈ పథకం నుండి మినహాయించాలని, దీంతో ఆర్టీసీకి కొంత నష్ట తీవ్రత తగ్గుతుందని తెలిపారు. పరిమితులు లేకుండా మహిళలకు ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రైతు బంధు పథకం మాదిరిగానే ధనికులకు మేలు జరిగేలా, ప్రభుత్వాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఉచిత ప్రయాణాలతో ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రతినెల రూ.3 వేలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యులు ఎల్మల మంజుషా, ఏనుగు శ్యామల, బరుకుంటి రాజీవ్, దుమ్మ తిరుపతి, బడుగు రాజేశ్వర్, కరాడి గంగన్న, అగ్గిమల్ల నవీన్, బండారి సంతోష్, తోంటికురి సంతోష్, గోంటిముక్కుల ఓమన్న ఉన్నారు.

ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రిమ్స్ వైద్య విద్యార్థులు దుర్మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘటన స్థలాన్ని సందర్శించారు. సోమవారం మహారాష్ట్రలోని పాండ్రకవడకు వెళ్లి ఆస్పత్రిలోని మార్చురీలో మృతదేహాలను సందర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను రిమ్స్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను ఆదిలాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని ఖాప్రి గ్రామంలో సోమవారం బజారంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని తెలిపారు. పాఠశాలకి గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, హరి కష్ణ, రవి, అథర్వ్, అశోక్, భగవండ్లు, గ్రామా పెద్దలు పాల్గొన్నారు.

తాత్కాలిక లైబ్రేరియన్ పోస్టులకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఖాళీగా ఉన్న రెండు లైబ్రేరియన్ పోస్టులకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్త కొప్పుల స్వరూప రాణి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు బీఎల్ఐఎస్‌సీ రెగ్యులర్ విధానంలో చదివి ఉండాలన్నారు. ఎమ్ఎల్ఐఎస్‌సీ చదివిన వారికి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 21న ఉదయం 10 గంటల వరకు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ఆదిలాబాద్‌లో దరఖాస్తులు సమర్పించి అదే రోజు జరిగే ఇంటర్వ్యూలకు నిజా ధృవపత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

నేడు జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆదిలాబాద్‌లోని ఆర్యభట్ట పాఠశాలలో ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజింగ్ కార్యదర్శి కాంతారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు సంబంధిత వయస్సు ధృవీకరణ పత్రాలతో నాలుగు సెట్ల ఎలీజీబీలీటీ ఫారాలు పూర్తిచేసుకుని తీసుకురావాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాలబాలికల క్రీడా జట్లు ఉదయం10 గంటలకు పోటీల కన్వీనర్ శ్రీవర్ధన్ రెడ్డి, జబాడే రాష్ట్రపాల్‌కు రిపోర్ట్ చేయాలని సూచించారు.

డైట్ ప్రవేశాల షెడ్యూలు విడుదల

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కోర్స్ కోసం, డీఈఈ సెట్-2023 రాసిన అభ్యర్థులకు ఫేజ్-1 ప్రవేశాల కోసం షెడ్యూలు విడుదలైనట్టు డైట్ కళాశాల రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. డీఈఈ సెట్-2023 రాసిన అభ్యర్థులకు ఈనెల 20 నుండి షెడ్యూల్ ప్రకారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ఫీ పేమెంట్, సీట్ అలాట్మెంట్ సంబంధిత షెడ్యూలు ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి

- అర్జీలు స్వీకరించిన కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

పాఠశాలలు, కళాశాలల్లో హాజరు శాతం పెంచాలి..

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం ఉన్నందున జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించి సంక్షిప్త సమాచారాన్ని మంగళవారంలోగా అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్టళ్ల, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం భీంపూర్ తహసీల్దార్ జె.నారాయణ గుండె పోటుతో మరణించినందున అధికారులతో కలిసి కలెక్టర్ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, సంక్షేమ శాఖ అధికారులు రాథోడ్ రమేష్, రాజాలింగు, సునీత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదుల విభాగంలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

నియోజకవర్గ అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నవతెలంగాణ-బోథ్

నియోజకవర్గ అభివృద్ధికి కలిసి కట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. సమస్యలపై దృష్టి సారిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేక చూడాలన్నారు. అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో రోడ్డు, మంచినీటి, అంగన్‌వాడి భావనలు దూర ప్రాంతాలకు రేషన్ సరుకులు అందించే విధంగ చూస్తామన్నారు. నాగపూర్ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. తను జెడ్పీటీసీగా ఉన్న సమయంలో రోడ్డుకు రూ.2 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రుక్మన్ సింగ్, మండల కన్వీనర్ నారాయణ్ రెడ్డి, ఎంపీపీలు నిమ్మల ప్రీతం రెడ్డి, సజన్ రాథోడ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు తహిర్, సర్పంచ్ సురేందర్ యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నాయకులు పెంట వెంకటరమణ, ముండే పాండురంగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటి కార్యాలయం ప్రారంభం..

మండల కేంద్రంలోని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. సొసైటీ సభ్యులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సొసైటీ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. సేవ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ మాసం అనిల్, సొసైటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కుమురంభీం గూడ వాసులకు పట్టాలివ్వాలి

- కలెక్టరేట్ ఎదుట తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మావల పరిధిలోని కుమురం భీం గూడలో నివాసం ఉంటున్న ఆదివాసులకు పట్టాలు ఇవ్వడంతో పాటు మౌళిక వసతులు కల్పించాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ అన్నారు. సోమవారం కాలనీ నుంచి ర్యాలీగా కలెక్టర్‌కు చేరుకొని ధర్నా నిర్వహించారు. ప్రధాన గేటు ఎదుట బైటాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కలెక్టర్ రాహుల్ రాజ్ అక్కడి చేరుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆదివాసీలు నివాసం ఉంటున్న 22 ఎకరాలు ప్రభుత్వ భూమని, కానీ సదరు వ్యక్తి తనదని కోర్టును ఆశ్రయించడంతో అతనికి అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అయితే ఆ భూమి ప్రభుత్వానికి చెందినదేనని సుప్రీంలో కేసు వేస్తున్నామని తెలిపారు. ఆదివాసులు వారి అర్హుల లిస్టును అందిస్తే అనువైన చోట స్థలాలు ఇచ్చే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అయితే ఆదివాసీల ధర్న నేపథ్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ మావల మండలంలోని బట్టిసావర్గం శివారులోని సర్వే నంబర్72/23 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోని నివాసం ఉంటున్న ఆదివాసులకు మౌళిక వసతులు కల్పించాలన్నారు. సర్వే 72లో 460 ఎకరాలు ఉండేదని, 1954లో వ్యవసాయం కోసం కొందరికి లావుని పట్టాలు ఇచ్చిందన్నారు. వారు అక్కడ లేక పోవడంతో 1960లో వాటిని ప్రభుత్వం ఖరీజ్ చేసిందని తెలిపారు. కానీ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి దొంగ పట్టాలు సృష్టించి తమ పేరున మార్చుకున్నారని ఆరోపించారు. ఆదివాసుల పోరాటల స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామన్నారు. నూతనంగా ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు పట్టాలివ్వాలన్నారు. లేని పక్షంలో ఇందిరా పార్కు, ప్రజాభవన్ వద్ద ఆందోళనలు చేపడుతామన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న తుడుం దెబ్బ నాయకులు

సర్వసభ్య సమావేశం ఎందుకు..?



నవతెలంగాణ-తలమడుగు

ప్రజా సమస్యల పరిష్కరం కోసం ప్రతిమూడు నెలలకు ఒక సారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అధికారులుండరు.. నాయకులు రారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అటు అధికారులు.. ఇటు ప్రజాప్రతినిధులు రాలేదు. గ్రామ, మండల స్థాయి సమస్యలను వివిధ శాఖల పనితీరుపై ప్రజల సమస్యలను విన్నవించడానికి నాయకులు హాజరు కాకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా తమకు పట్టనట్టు వ్యవహరించడం పట్ల ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. హాజరైన అధికారులు కూడా వారి ప్రగతి నివేధికలు చదివి వినిపించారు. సమస్యలను ప్రస్తవించడానికి, వినడానికి అధికారులు, ప్రజాప్రజాప్రతినిధులు కూడా లేరు. ఎందుకు సమావేశం జరిగిందో ఎవరికి కూడా అర్థం కావడం లేదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఎదో సమావేశం నిర్వహించమన్న చందంగా సర్వసభ్య సమావేశం జరిగింది. హాజరైన కొంతమంది అధికారులతో సమస్యలపై చర్చించి, సమస్యలు విన్నవించి ముగించుకొని ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. ఈ సమావేశం జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు దివ్య, మండల అభివృద్ధి అధికారి రమాకాంత్, అధికారులు పాల్గొన్నారు.

పంటలపై అడవి పందుల దాడి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రైతులు పండించిన పంటలకు వాతావరణ మార్పులతో వివిధ తెగుళ్ల సోకి దిగుబడి వస్తుందో లేదోననే అయోమయంలో రైతన్న ఉన్నాడు. మరోవైపు అడవి జంతువుల బెడదతో వారం రోజులలోపు చేతికి వచ్చే కంది పంట నష్టపోతున్నాడు. రైతులు ఆరు గాలం శ్రమించి కాపాడుకుంటు వస్తున్న పంటలపై అడవి పందులు దాడి చేయడంతో రైతన్న ఆందోళన చెందుతున్నాడు. వాటి నుంచి తమ పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. మండలంలోని దుబ్బగూడ, దేవాపూర్, శంకర్ గూడ, మెండాపల్లి తదితర గ్రామాల్లో పంటలపై అడవి పందుల దాడులు పెరిపోయాయి. రైతులు తమ పంటలను రక్షించేందుకు రాత్రి వేళలో కాపలాకు వెళ్లాల్సిన పరిస్థితి. రాత్రిళ్ల నిద్ర లేక అనేక రోగాలకు కారణం అవుతుందన్నారు. తమ పంటలను పందుల నుంచి రక్షించుకునేందుకు నానతంటాలు పడుతున్నాట్టు రైతులు అంటున్నారు. అటవీ శాఖ అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కందితో టమాటా, కూరగాయల వంటి పంటలను ధ్వంసం చేస్తుండటంతో రైతన్న లాబోదిబోమంటున్నాడు. క్షేత్రస్థాయిలో అటవీ అధికారులు పంటలను సర్వేచేసి నష్ట పరిహారం అందించడంతో పాటు పందుల నుంచి పంటలను రక్షించాలని మండల రైతులు కోరుతున్నారు.



నామ మాత్రంగా సర్వసభ్య సమావేశం

- ఎనిమిది శాఖల అధికారులు డుమ్మా



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ గండ్రత్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగానే జరిగింది. ఎంపీటీసీ కోరంలేక ముందుగా వాయిదా వేస్తామని భావించారు. అయితే కొంత ఆలస్యంగా ఎంపీటీసీ కోరం వచ్చిన తర్వాత సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అయిన కూడా ఎనిమిది శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో సభ్యులు అధికారులు లేక సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక తలలు పట్టుకున్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు వారి ప్రగతి నివేధికలు చదివి వినిపించారు. హాజరైన అధికారులు వారి నివేధికలు నామమాత్రంగానే చదివి వినిపించారు. సమస్యలపై సభ్యులు ఎలాంటి ప్రస్తవనలు చేయకపోవడంతో సభ తొందరగానే ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి కాంత్, తహసల్దార్ దిలీప్, కోఆప్షన్ సభ్యుడు ఆరీఫ్ పాల్గొన్నారు.

మావలలో రోడ్డు ప్రమాదం

- స్కూటీపై పడ్డ కరెంట్ పోల్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రోడ్డుపై వెళ్తున్న స్కూటీని వెనక నుండి వస్తున్న ఓ వాహనం ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి గాయలైన ఘటన మావల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మావల ఎస్సై విష్ణువర్ధన్ వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారు జామున మావల స్మశాన వాటిక వద్ద ముందు వెళ్తున్న యాక్టివా స్కూటీని వెనుక నుంచి వచ్చిన జీపు ఢీకొని, పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో విద్యుత్ స్తంభం విరిగి యాక్టివా వాహనంపై పడిపోయింది. వాహనం నుజ్జునుజ్జు కాగా మావలకు చెందిన స్కూటి నడుపుతున్న వంశీకి తీవ్ర గాయాలయ్యాయి. వంశీని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. 11 కెవి విద్యుత్ స్తంభం విరిగిపడటంతోనే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

గర్భిణీలకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం డా.రాంబాబు గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సబ్ సెంటర్ పరిదిలోని 8 గ్రామాలకు సంబంధించిన 46 మంది గర్భిణీలకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి రక్తహీనతతో ఉన్నవారికి ఐరన్ మాత్రలు ఇంజెక్షన్‌లను అందించారు. అనతరం పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఓ లక్ష్మి, హెచ్ఈఓ నాందేవ్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహన్ చరణ్ దాస్, సత్యవ్వ వైద్య సిబ్బంది షీలా, కవిత, జ్యోతి, లక్ష్మి జీజా, సుగుణ, గుంపాబాయి ఉన్నారు.

గుండె పోటుతో తహసీల్దార్ మృతి

నవతెలంగాణ-తాంసి



గుండె పోటుతో తహసీల్దార్ నారాయణ అకాల మృతి చెందడంతో తోటి కార్యాలయ సిబ్బందితో పాటు మండల వాసులను దిగ్భ్రాంతికి గురి చేసింది. వివరాల్లోకి వెళ్లితే భీంపూర్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న బీ.నారాయణ ఆదివారం నిర్మల్‌లోని తమ ఇంట్లో గుండె పోటు రావడంతో కుటుంబీకులు వెంటనే చికిత్స కోసం నిజామాబాద్‌లోని ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సోమవారం చికిత్స పొందుతూ తహసీల్దార్ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిర్మల్ నుండి భీంపూర్‌కు బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. వచ్చిన కొన్ని రోజుల్లోనే అందరితో కలిసిమెలిసి ఉంటూ అందరి మన్ననలు పొందారు. ఆయన అకాల మరణం పట్ల ఉద్యోగులతో పాటు మండల వాసులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన చిన్న పోశెట్టి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న సోమవారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. పోశెట్టి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, మాజీ ఎంపీపీ సేవ్వా జగదీష్, కుమ్ర రాజు, సంతోష్, గేడం రాము, గంగయ్య యాదవ్ పాల్గొన్నారు.